# ఘనంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు దినోత్సవం

**విశ్వంభర, అనంతగిరి :** అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అనంతగిరి మండల ఉపాధి హామీ పథకం ఏపీవో నూకబత్తిని వెంకన్న పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ 2006 ఫిబ్రవరి 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలోని బండ్లమూడి గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 100 రోజుల పనిదినాలను 125 రోజులు పనిదినాలు పెంచడం జరిగిందని అన్నారు. ఈ పథకానికి



ఇప్పటిదాకా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును అలాగే కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య, మేట్లు కొల్లు సుబ్బారావు,గడ్డం వీరబాబు, బుర్రా వీరబాబు, గరిడేపల్లి కనకయ్య, బుర్రా ఉమ, బుర్రా చిలకమ్మ, బాదరబోయిన నాగేంద్ర, ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ పరామర్శ

**విశ్వంభర, గుండాల:** గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నిమ్మల మాధవరెడ్డి తల్లి ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించాడు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్, వెల్మజాల గ్రామ సర్పంచ్ కొరిమిళ్ళ కవిత, శ్రీను, సంగి బాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కొండలో బ్రహ్మోత్సవాలు నేటి నుంచి



**విశ్వంభర-సిద్దిపేట:** రూరల్ మండలం పుల్లూరు తిరుమల కొండలో శ్రీ లక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వైదిక నిర్వాహకులు కలకుంట్ల వెంకట నరసింహాచార్యులు, శ్రీ వత్సవ చార్యులు, కోవెల పూజారి రామానుజ రామచంద్ర స్వామి సోమవారం మీడియాతో మాట్లాడారు. 3వ తేదీన ఉదయం మూలమూర్తి అభిషేకం, సాయంత్రం గరుడ వాహన సేవ, 4వ తేదీన ఉదయం సుప్రభాతం, నిత్యారాధన, మధ్యాహ్నం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, 5వ తేదీన ప్రాబోధిక, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం, సాయంత్రం భేరీ పూజ, హోమం, బలిహరణం, 6వ తేదీన ఉదయం నిత్య హోమం, హస్తా నక్షత్రయుక్త, అభిజిత్ లగ్నమున శ్రీవారి కల్యాణం, అన్నదానం, సాయంత్రం మూలమంత్ర హవనం, 7వ తేదీన ఉదయం విశేష సుదర్శన నరసింహ హవనం, మధ్యాహ్నం మహాపూర్ణహుతి, చక్రతీర్థం, సాయంత్రం సప్తావరణం, ఆచార్య సన్మానం వంటి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అర్చకులు వెంకట నరసింహాచార్యులు, శ్రీ వత్సవచార్యులు తెలిపారు.

# తెలంగాణ యువతను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కప్పాటి పాండురంగా రెడ్డి**




**విశ్వంభర, మహేశ్వరం :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యువతను పక్కదోవ పట్టిస్తోందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి ఆరోపించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటిస్తున్న పెట్టుబడులన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఎంఓయూలు చేసుకుంటూ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు.? నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామంటూఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాస్తవ దూరమైన ప్రకటనలతో మరోసారి యువతను మోసం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, చిత్తశుద్ధితో కూడిన పాలన అందించాలని ఆయన హితవు పలికారు.

# నాగిరెడ్డికి గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం



**విశ్వంభర, అనంతగిరి:** అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మన్నెం నాగిరెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరులో అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ చైర్మన్ పెండెగంటి విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రంజాన్ రమేష్, కుడుముల వెంకటరామి రెడ్డి, టి. నాగరాజు, డాక్టర్ చల్ల నాగేశ్వరావు, బీ ఆర్ సోమ శేఖర్ రెడ్డి, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య పాల్గొన్నారు.

# 6పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: సర్పంచి రేణుక

**విశ్వంభర,ఇనుగుర్తి:** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సర్పంచి బానోతు రేణుక అన్నారు. మండలంలోని పెద్దతండ(సీఎం), భూక్యతండ అంగన్వాడీ కేంద్రాలకు చెందిన తల్లులకు, పిల్లలకు,బాలింతలకు,గర్భిణీలకు సర్పంచ్ రేణుక ఆయా సెంటర్ల అంగన్వాడీ టీచర్లతో కలిసి సోమవారం గుడ్లు,బాలామృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫీడింగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెంటర్లోని పిల్లలతో ఓనమాలు దిద్దించారు. కార్యక్రమంలో సర్పంచి భర్త బానోతు నరేష్, అంగన్వాడీ టీచర్లు లలిత, అనిత తదితరులు పాల్గొన్నారు.



# చీకటి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభం**



**విశ్వంభర, మహేశ్వరం :** కందుకూరు మండలం పులి మామిడి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన స్వయంభు చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ పాలకవర్గంతో కలిసి శ్రీరాములుని సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎడ్లబండ్ల పోటీలను శ్రీరాములు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో ఇలాంటి పండుగలు, ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. స్వయంభు శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పాపగల్ల రాములు, వార్డు సభ్యులు అనురాధ, రవి, వెంకటయ్య, మల్లేష్, అంజయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రవీణ్, సాయి, బూత్ అధ్యక్షులు బండ నగేష్, మహేష్, బిజెపి సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాగారం మండలానికి 108 వాహనాన్నికేటాయించాలి



**విశ్వంభర, నాగారం:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందాలంటే 108 అంబులెన్స్ వాహనాన్ని కేటాయించాలని బీఆర్ఎస్ నాగారం మండల పార్టీ ఉపాధ్యక్షుడు దోమల బాలముల్లు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు, హఠాత్తు అనారోగ్య పరిస్థితుల్లో 108 సేవలు కీలకమని, కానీ ప్రస్తుతం అంబులెన్స్ అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గ్రామాల నుంచి దూర ప్రాంతాలలోని ఆస్పత్రులకు వెళ్లాలంటే విలువైన సమయం వృథా అవుతోందని, దీనివల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే 108 వాహనం ప్రతి మండలంలో ఉండటం అత్యవసరమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలానికి ఒక అంబులెన్స్ కేటాయించాలని ఆయన కోరారు.

# ఉపాధి పనులను పారదర్శకంగా చేపట్టాలి

**సర్పంచ్ స్రవంతి రమేష్**



**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలంలోని హోమంతాలపల్లి పంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను గ్రామ సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. సర్పంచ్ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమని, ఈ పథకం ద్వారా గ్రామీణులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. పనులు నాణ్యతతో, పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్థులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# చెరులో పడి ఇద్దరు విద్యార్థులు మృతి







**విశ్వంభర. మహేశ్వరం :** మహేశ్వరం మండలం కేసి తండాకు చెందిన జటావత్ రమేష్ కొడుకు రిషి (6), జటావత్ శంకర్ కొడుకు బద్రీనాథ్ (8) కేసీ తండా సమీపంలో ఉన్న కొత్వాల చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఆడుకుంటూ చెరువు వద్దకు వెళ్లారు . ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయారు. సాయంత్రం అయినా ఇంటికి పిల్లలు రాకపోవడంతో వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురై చుట్టుపక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు మహేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మిస్సింగ్ కేసుగా కేసు నమోదు చేసుకొని సిఐ వెంకటేశ్వర్లు కేసీ తండా పక్కన ఉన్న కొత్వల చెరువులో పడిపోయారని అనుమానంతో రిస్క్యూ టీం సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు ఆదివారం రాత్రి నుండి చేపట్టగా సోమవారం ఉదయం జటావత్ రిషి, జటావత్ బద్రీనాథ్ మృతదేహాలను వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విద్యార్థులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సూర్యాపేటలో అభ్యర్థులకు బీ-ఫార్మ్‌ల అందజేత

**విశ్వంభర,సూర్యాపేట:** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ-ఫారమ్‌లను పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ అందజేశారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ గుర్తును విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం వట్టే జానయ్య యాదవ్ తో కలిసి అభ్యర్థులందరు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయం నుంచి సూర్యాపేట పురపాలక సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి బీ-ఫారమ్‌లను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పార్టీగా ఏర్పడిందని తెలిపారు. సమాన్యాయం, పేద ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు అగ్రకులాల పార్టీల బీ-ఫారమ్‌ల కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నాయకులు దురుచూపులు, అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయినా వారికి రాజకీయంగా న్యాయం జరగలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, సూర్యపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, కార్యదర్శి ఏశబోయిన మల్లేష్, పెన్పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మురళి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి కృషి

**జిల్లా ఎస్పీ కె. నరసింహ**



**విశ్వంభర,సూర్యాపేట:** ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ నరసింహా సూచించారు. ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యను తెలుసుకున్నారు . పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని పోలీస్ అధికారులకు లకు సూచించారు.

# ఆమనగల్లు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

■ **ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**విశ్వంభర, ఆమనగల్లు:** కాంగ్రెస్ అభ్యర్థులను ఆమనగల్లు మున్సిపాలిటీలో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు . సోమవారం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీలోని 15 వార్డులలోని కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫారం లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు ఒక్క వార్డ్లో కూడా విజయం దక్కదన్నారు. మున్సిపాలిటీలో త్వరలో షాపింగ్ కాంప్లెక్స్, ఆర్డీవో కార్యాలయం, ఆర్టిఓ ,ఎస్టిఓ కార్యాలయలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానని తెలిపారు, ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, గుర్రం కేశవులు, అవ్వారి శివలింగం, కృష్ణ నాయక్, మల్లయ్య, మానయ్య, శ్రీనివాస్, మహేష్, రమేష్, ఖాదర్, శ్రీశైలం,అలీం తదితరులు పాల్గొన్నారు.

# దొరల పాలన నుంచి విముక్తి కోసం పోరాడిన యోధుడు ముగ్దుం మొయినుద్దీన్



**విశ్వంభర, చిక్కడపల్లి:** భాషా-- సాంస్కృతిక శాఖ సౌజన్యంతో త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న "ఎందరో మహానుభావులు" కార్యక్రమ పరంపరలో భాగంగా.. ముగ్దుం మొయినుద్దీన్ యాది పేరుతో సంస్మరణ సభ సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో నిర్వహించారు. ఈ సందర్భంగా గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి మాట్లాడుతూ నిజాం దొరల పాలన నుంచి విముక్తి కోసం పోరాడిన యోధుడు ముగ్దుం మొయినుద్దీన్ అని అన్నారు. కార్మిక సంఘ నాయకుడిగా, కవిగా, జర్నలిస్టుగా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన అరుదైన కమ్యూనిస్ట్ నాయకుడని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆయనను సంస్మరించడం గానసభ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్, ముంగరాజు, రుక్మిణి, ప్రదీప్ చంద్ర, జి. సీత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను విజయవంతం చేయండి



**విశ్వంభర, గుర్రంగూడ :** తెలంగాణ రాష్ట్ర డెఫ్ క్రికెట్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా గుర్రంగూడ జివిఆర్ క్రికెట్ గ్రౌండ్ లో జరగనున్న క్రికెట్ , ఇతర ఆటల పోటీలను విజయవంతం చేయాలని అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి, డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డేఫ్ జాతీయ అధ్యక్షుడు, కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, వెంకటేష్ గౌడ్ కోరారు. గ్రౌండ్ వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. వారు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. క్రీడలు మనసుకు ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారు. క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలు అలవడతాయని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వల్ల చెడు అలవాట్లకు దూరమవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు

# ఇరిగి ముత్తమ్మ పదవీ విరమణ



**విశ్వంభర, త్రిపురారం:** త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన ఇరిగి ముత్తమ్మ గత కొన్ని సంవత్సరాలుగా త్రిపురారం గ్రామపంచాయతీ సిబ్బందిగా విధులు నిర్వర్తిస్తున్నారు. పెద్దదేవులపల్లి, మిర్యాలగూడ (డి.యల్.పి.ఓ కార్యాలయం), త్రిపురారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో 40 సంవత్సరాలకుపైగా సహాయకురాలిగా సేవలందించారు. ఆమె సోమవారం పదవీ విరమణ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పలువురు ఆమెను సన్మానించారు. త్రిపురారం మండలం పరిషత్ అభివృద్ధి అధికారి విజయకుమారి,త్రిపురారం గ్రామ సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు,గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామపంచాయతీ సిబ్బంది, ఇరిగి ముత్తమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.